# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 86 ప్రకాశం, గురువారం 25- 12 - 2025 పేజీలు : 4 వెల. 2 /-



**రిపోర్టర్లు కావలెను**

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.



సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

**98497 07349**


## గిద్దలూరు నియోజకవర్గం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్




**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా...** గిద్దలూరు నియోజకవర్గం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ కంభం మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు పదవికి షేక్ ఇబ్రహీం రాజీనామా

## కేజీబీఎస్ హాస్టల్ భవనం ప్రారంభోత్సవం



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**తాళ్లూరులో కస్తూరిబాయి బాలికల హాస్టల్ భవనం ప్రారబోత్సవ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలాబాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి , దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ గొట్టిపాటి లక్ష్మీ , కడియాల లలిత్ సాగర్ , మాజీ శాసనసభ్యులు పాపారావు, హాస్టల్ వార్డెన్ ఆవుల కుమారి పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్**,క్రైస్తవ సోదర, సోదరీమణుకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు.ప్రేమ, దయ, శాంత గుణాలకు ఏసుక్రీస్తు మార్గదర్శకులు అని మరియు క్రిస్మస్ పండుగ కరుణ, త్యాగానికి ప్రతీక అని తెలిపారు. ఈ క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో సంతోషం నింపాలని, ఆనందపు కాంతులు వెదజల్లాలని ఆయన ఆకాంక్షించారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు ! వైసిపిఇన్చార్జి బుర్రా.మధుసూదన్ యాదవ్

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**క్రీస్తు జన్మదినం బంధు,మిత్రులతో ఉమ్మడి కుటుంబాల మధ్య సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.క్రైస్తవ సోదరీ సోదరీమణులతో పాటు నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభములు ఉండాలని చెప్పారు.లోక రక్షకుడు ప్రభువైన యేసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ శుభాకాంక్షలు క్రైస్తవ సోదర సోదరీమణులతో పాటుగా కందుకూరు నియోజకవర్గ ప్రజలకు తెలిపారు. క్రీస్తు జన్మదినం లోకానికి వెలుగులను తీసుకువచ్చిందని, మానవాళి అందరికీ మంచిని పంచిందని క్రీస్తు బోధించిన దయ, కరుణ, ప్రేమ,వాత్సల్యాలను ప్రజలందరూ పాటించి తమ వ్యక్తి గత జీవితాలను ఆనందమయంగా మలుచుకోవాలని కోరుతూ క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు నియోజకవర్గ ప్రజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ప్రపంచ మానవాళి రక్షణ కొరకు ప్రభువైన ఏసుక్రీస్తు కన్యగర్భమున జన్మించి పాపులను రక్షించుటకు రక్తం ద్వారా పాప విమోచన కాగించారని ఆయన జీవించినంత కాలం బోధించిన ఆదర్శాలు ఆచరణీయమని తెలిపారు. ఈ క్రిస్మస్ ను క్రైస్తవ సోదరులందరూ ఆనందోత్సవాల మధ్య బంధు,మిత్రులతో



కలిసి ఉమ్మడి కుటుంబాల సమక్షంలో క్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** తూర్పు రాయలసీమ ప్రకాశం, నెల్లూరు,చిత్తూరు క్రైస్తవ సోదర సోదరీమణులకు కుప్పం నియోజకవర్గ సమన్వయకర్తల చైర్మన్, శాసనమండలి విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ క్రిస్టమస్ శుభాకాంక్షలనుతెలియజేశారు. క్రైస్తవ సోదరులందరూ భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పండగ జరుపుకోవాలని ఆయన కోరారు. క్రిస్మస్ అంటే ఏసు ప్రభువును ఆరాధించే రోజు. విశ్వవ్యాప్తంగా ప్రజలందరిలో ప్రేమ,సహనం, శాంతి, కరుణ కూడిన విశ్వాసపూరితమైన, ఏసుక్రీస్తు చూపిన మార్గం మనందరికీ అనుచరణీయం అని ఆయన అన్నారు. క్రైస్తవ సోదర,సోదరీమణులు అందరూ సామరస్యం కోసం ఏసు ప్రభువును భక్తిశ్రద్ధలతో ప్రార్థించాలని ఆయన కోరారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు

### మాజీ మంత్రి మానుగుంట మహీధర రెడ్డి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**క్రైస్తవ సోదరి, సోదరులకు, నియోజకవర్గ ప్రజలకు, మానుగుంట అభిమానులకు,శ్రేయోభిలా షులకు ప్రపం చానికి శాంతి మార్గా న్ని చూపిన శాంతి దాత యేసుక్రీస్తు ప్రభువు ఈ భూలోకానికి వచ్చి 2025 వ జన్మదినం సందర్భంగా ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి మానుగుంట మహీదర్ రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ పర్వదినాన అందరూ సంతోషంతో శాంతిసమాధానాలతో కుటుంబాలుగా ప్రభు ఆశీర్వాదాలతో వర్ధిల్లాలని పేర్కొన్నారు.






**క్రైమ్ కౌంటర్ న్యూస్...** మేదరమెట్ల పోలీస్ స్టేషన్ విచ్చేసిన బాపట్ల జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఐపిఎస్ ను హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ మర్యాదపూర్వ కలిసి హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా రెండు దశాబ్దాలు పైగా రాష్ట్రంలో జిల్లాల్లో మానవ అక్రమ రవాణా బాలల అక్రమ రవాణా నిర్మూలన కొరకు హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల కొరకు, బాలల హక్కుల పరిరక్షణ కొరకు బాలివాహలు బాలలపై జరిగే లైంగిక దోపిడీలు నిర్మూలన కొరకు అనేక సామాజిక అంశాల పైన జిల్లాలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ పనిచేస్తుందని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు బీవి సాగర్ ఎస్పీకి వివరించడం జరిగినది స్పందించిన ఎస్పీ కచ్చితంగా స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వం పోలీస్ అందరూ సమన్వయంతో సమాజంలో యువత పైన తీవ్ర చెడు ప్రభావం చూపిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలన కొరకు, సమాజంలో సంఘవిద్రోహక శక్తులపై కఠినంగా వ్యవహరించాలని బాలల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేయాలని, వ్యాధి నిర్మూలనకు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కలిగించాలని ఎస్పీ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పి ఎండీ మోయిన్ అద్దంకి రూరల్ సిఎం మల్లికార్జునరావు, మేదరమెట్ల ఎస్ ఐ ఎస్ కే రఫీ, కొరిసపాడు ఎస్ఐ సురేష్ కుమార్, ఏఎస్ఎల్ పోలీస్ కానిస్టేబుల్ చేసే సిబ్బంది పాల్గొన్నారు....

## మెడికల్ కాలేజీల విషయంలో వెనక్కి తగ్గేదే లేదు: చంద్రబాబు



**క్రైమ్ కౌంటర్ న్యూస్...** పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం విషయంలో వెనక్కి తగ్గేదే లేదని సీఎం చంద్రబాబు అధికారులను సూచించారు. దేశవ్యాప్తంగా పీపీపీ విధానం అమలులో ఉందని, టెండర్స్ ప్రక్రియపై బిడ్డర్స్‌తో సంప్రదింపులు జరపాలన్నారు. ఆదోని మెడికల్ కాలేజీపై ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాలేజీ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.




క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా.... జాతీయస్థాయిలో కరాటే బ్లాక్ బెల్ట్ లో బహుమతి సాధించిన వివేకానంద స్కూల్ విద్యార్థి జోయ సిద్దికి. లక్ష రూపాయలు ప్రకటించిన మధ్యప్రదేశ్ ప్రభుత్వం మార్కాపురం పట్టణంలోని. శ్రీ వివేకానంద విద్యాపీఠం నందు ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి ఎస్.కె జోయ సిద్దికి జాతీయస్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్ విభాగంలో కరాటే బ్లాక్ బెల్ట్ నందు తృతీయ బహుమతి సాధించింది. దీనికిగాను మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు నగదు బహుమతి ప్రకటించింది ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మల్లికార్జున మాట్లాడుతూ, జాతీయస్థాయిలో కరాటే విభాగం నందు తృతీయ బహుమతి సాధించడం ఎంతో గొప్ప విషయం అని, ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి జోయ సిద్దికి ని ప్రత్యేకంగా అభినందించారు, వివేకనంద స్కూల్ ప్రెసిడెంట్ సత్యనారాయణ చేతుల మీదుగా కరాటే లో విజయం సాధించిన విద్యార్థి కి చిరు సన్మానం చేశారు, అనంతరం ప్రెసిడెంట్ మాట్లాడుతూ, విద్యార్థులు అన్ని రంగాల్లో చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని అభివర్ణించారు. అనంతరం లక్ష రూపాయల బహుమతిని విద్యార్థి %ంగ%, జోయ సిద్దికి ప్రధానం చేశారు. విద్యార్థి యొక్క విజయానికి తోడ్పడిన వారిలో వివేక నంద విద్యాపీఠం అధ్యక్షుడు పి. సత్యనారాయణ, కార్యదర్శి వై. ప్రసాద్, కోశాధికారి ఎం. ప్రసాద్, స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్. మల్లికార్జున, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.....

# నేడు భక్తులకు శీఘ్ర దర్శనం



శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడి

ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి, ఈ నెల 30వ తేదీ మంగళవారం వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు తమ కుటుంబ సభ్యులతో తక్కువ సమయంలో శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వీలుగా ఈ నెల 25 – 26 తేదీలలో శీఘ్రదర్శన టోకెన్ల జారీ ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి , కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు బుధవారం వెల్లడించారు, ఒక్కో శీఘ్ర దర్శనం టోకెన్ పై నలుగురు కుటుంబ సభ్యులను శ్రీవారి దర్శనానికి అనుమతించడం జరుగుతుందని పేర్కొన్నారు, శీఘ్ర దర్శనం టోకెన్ల కోసం భక్తులు ఎటువంటి రుసుమును చెల్లించవలసిన అవసరం లేదని పూర్తిగా ఉచితంగానే శీఘ్ర దర్శనం టోకెన్లను అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు, శీఘ్ర దర్శనం టోకెన్లను పొందగోరు భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించాలని ఆధార్ కార్డును వెంట తీసుకు వెళ్లాలని సూచించారు, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి నిర్వాహకులు కోరారు.

# డాక్టర్ ఉగ్రకు శుభాకాంక్షలు తెలిపిన.. డాక్టర్ ఆకుపాటి వెంకటేష్



పామూరు, డిసెంబర్ 24, క్రైం కౌంటర్ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్ష పదవి చేపట్టిన సందర్భంగా ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం 278 బూత్ కన్వీనర్ నీరుకట్టు రసూల్, కె ఎస్ ఎఫ్ సభ్యులు ఇండ్ల నరసింహారావు, తాళ్లపల్లి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక స్ప్రింగ్ బోర్డు పాఠశాల లో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు



క్రైమ్ కౌంటర్ న్యూస్...ప్రకాశం జిల్లా.... గిద్దలూరు లో స్థానిక స్ప్రింగ్ బోర్డు పాఠశాలలో ప్రీ క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ డా.జె.వి నారాయణ ప్రిన్సిపాల్ జాడి శ్వేత, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, హాజరయ్యారు. వేడుకలు ప్రార్థనతో ప్రారంభమయ్యాయి. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన యేసుక్రీస్తు జన్మకథ ఆధారిత నాటిక,క్రిస్మస్ నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రేమ, శాంతి, క్షమ, సేవా భావాలు వంటి క్రిస్మస్ సందేశాలను విద్యార్థుల ప్రదర్శనలు స్పష్టంగా ప్రతిబింబించాయి. సాంటా క్లాజ్ వేషధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డా.జె.వి నారాయణ మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ మానవత్వం, త్యాగం, సోదరభావాన్ని పెంపొందిస్తుందని అన్నారు. యేసుక్రీస్తు బోధనలను విద్యార్థులు తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. ప్రిన్సిపాల్ జాడి శ్వేత మాట్లాడుతూ, పాఠశాలలో ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు మానవ విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పాఠశాల డై

# క్రిస్మస్ శుభాకాంక్షలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి



ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి, లోకంలో పాపులను రక్షించి, ధర్మ స్థాపనకై యేసు ప్రభువు జన్మించిన రోజును క్రిస్మస్ పండుగగా ప్రపంచ ప్రజలు భక్తి, శ్రద్ధలతోజరుపుకుంటారనీ ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, టిడిపి యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి అన్నారు.మానవాళి మనుగడకు ప్రతీకలైన సకల జీవులపై కరుణ, నీతి, ప్రేమ, శాంతి, సహాయం, సహకారం, సహనం మొదలగు మంచి గుణాలతో ప్రజలందరూ జీవించాలని క్రీస్తు బోధించాడనీ చెప్పారు. జీవితంలో అనుసరణీయమైన క్రీస్తు బోధనలను అందరూ అనుసరించుచూ, దేవుని ఆరాధనతో క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరుచూ, జిల్లా క్రైస్తవ సోదర, సోదరీమణులకు ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియ జేశారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన.. నల్లబోతుల మహేష్




పామూరు, డిసెంబర్ 24, క్రైం కౌంటర్ లోకంలో పాపులను రక్షించి, ధర్మ స్థాపనకై యేసు ప్రభువు జన్మించిన రోజును క్రిస్మస్ పండుగగా ప్రపంచ ప్రజలు భక్తి, శ్రద్ధలతోజరుపుకుంటారనీ ఏపీ దళిత రైతు ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీల సంక్షేమ సంఘం ప్రకాశం జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు నల్లబోతుల మహేష్ అన్నారు.మానవాళి మనుగడకు ప్రతీకలైన సకల జీవులపై కరుణ, నీతి, ప్రేమ, శాంతి, సహాయం, సహకారం, సహనం మొదలగు మంచి గుణాలతో ప్రజలందరూ జీవించాలని క్రీస్తు బోధించాడనీ చెప్పారు. జీవితంలో అనుసరణీయమైన క్రీస్తు బోధనలను అందరూ అనుసరించుచూ, దేవుని ఆరాధనతో క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరుచూ, జిల్లా క్రైస్తవ సోదర, సోదరీమణులకు ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియ జేశారు.




క్రైమ్ కౌంటర్ న్యూస్...నెల్లూరు జి. జి. హెచ్. సూపర్డెంట్ కొండేటి. మాధవి , ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా.. వివరాలలోకి వెళితే...నెల్లూరు జి. జి. హెచ్. లో సదరం సర్టిఫికెట్ కొరకు వైద్య పరీక్షలు చేపించుకోవటానికి వచ్చినప్పుడు దివ్యాంగులకు వీల్ చైర్లు, కుర్చీలు మంచి నీటి వసతి లేకపోవడం వైద్య పరీక్షల కోసం దివ్యాంగులు చాలాసేపు నిరీక్షించటం లాంటి పలు అంశాలను సూపర్డెంట్ మాధవి , దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి అవన్నీ ఏర్పాటు చేయడంతో దూర ప్రాంతాల నుండి వచ్చే దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ కోసం వైద్య పరీక్షలకు వచ్చినప్పుడు ఎదుర్కొన్న సమస్యలు ఈరోజు చాలా వరకు లేకపోవడంతో సూపర్డెంట్ , ని కలిసి నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి తరపున రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా కృతజ్ఞతలు తెలపడం జరిగింది. బాలాజీ ఉమామహేశ్వర లాల్, సునీల్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు...

# ఆదోని మెడికల్ కాలేజీ నిర్మాణానికి ముందుకొచ్చిన 'కిమ్స్'కు ఆమోదం

## మిగిలిన బిడ్డర్లతోనూ సంప్రదింపులు
## వైద్య విద్య నాణ్యతలో రాజీ లేదు
## పీపీపీలో పేదలకు నాణ్యమైన వైద్యం
## జిల్లా మొత్తం 'కుప్పం సంజీవని' అమలు
## ఆరోగ్య శాఖకు చంద్రబాబు ఆదేశం



క్రైం కౌంటర్ న్యూస్ : అమరావతి, డిసెంబరు 24: పేదలకు నాణ్యమైన వైద్య విద్యను, వైద్యాన్ని అందించే విషయంలో ఎక్కడా రాజీపడేది, వెనక్కి తగ్గేది లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో పబ్లిక్–ప్రైవేట్–పార్టనర్‌షిప(పీపీపీ) విధానంలో చేపట్టిన మెడికల్ కాలేజీల నిర్మాణానికి కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా వయబులిటీ గ్యాప్ ఫండ్(వీజీఎఫ్) సహా ఇతర ప్రోత్సాహకాలు ఇవ్వాలని సూచించారు. ఆదోని మెడికల్ కాలేజీ నిర్మాణానికి ముందుకు వచ్చిన కిమ్స్ సంస్థతో ఒప్పందం చేసుకోవాలన్నారు. కాలేజీ నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. అలాగే మిగిలిన కాలేజీలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు బిడ్డర్లతో సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. బుధవారం సచివాయంలో వైద్య ఆరోగ్య శాఖపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం ప్రస్తావనకు వచ్చింది. దేశ వ్యాప్తంగా పీపీపీ విధానం అమల్లో ఉందని, పేద వర్గాలకు నాణ్యమైన, కార్పొరేట్ వైద్యం అందించే విషయంలో పీపీపీ విధానంలో ముందకువెళ్లాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలను మందుకు తీసుకువెళ్లేందుకు అవసరమైన కార్యాచరణతో పని చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు స్పందిస్తూ.. పీపీపీ ప్రాజెక్టుల అమలును ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం, ఆర్థిక వ్యవహారాల విభాగం, ఆర్థిక శాఖ ద్వారా పలు విధానపరమైన అంశాలకు సహకరించేందుకు ఆర్థిక సహాయ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ క్రమంలో అమలులో ఉన్న వీజీఎఫ్ ఆర్థిక చేయూతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో సగం భరించాలని కేంద్రం సూచించిందని వెల్లడించారు. దీనిలో భాగంగా వైద్య రంగంలో వీజీఎఫ్ కింద ఇచ్చే 60 శాతం ఆర్థిక మద్దతులో చెరో 30 శాతం చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తీసుకుంటాయన్నారు. వీజీఎఫ్ ద్వారా అరుణాచల్‌ప్రదేశ్, జార?ండ్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఆసుపత్రులు, వైద్య కళాశాలలు నిర్మించేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం ఇప్పటికే అనుమతులు ఇచ్చిందని చెప్పారు. పీపీపీ విధానం ద్వారా వైద్య కళాశాలలు, ఆసుపత్రులు, కీలక ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతం అవుతుందని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందబాటులోకి వస్తాయని కేంద్రం అభిప్రాయపడినట్లు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తొలి విడతలో చేపట్టిన ఆదోని, మదనపల్లె, పులివెందుల, మార్కాపురం మెడికల్ కాలేజీలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను అధికారులు సీఎంకు వివరించారు. కుప్పంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన 'సంజీవని ప్రాజెక్టు' అమలుపైనా సీఎం చంద్రబాబు అధికారులతో చర్చించారు. త్వరలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టును అమలు చేసేలా అధికారులు ఎలాంటి కసరత్తు చేస్తున్నారని ఆరా తీశారు. కుప్పంలో ఎదురైన అవరోధాలను అధిగమిస్తూ, చిత్తూరు జిల్లా వ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టును అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరికి డిజిటల్ హెల్త్ రికార్డులు ఇచ్చేలా రూపొందించిన ఈ ప్రాజెక్టును ఎప్పటికప్పుడు ఆధునీకరించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ సమీక్షలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, సెక్రటరీ సౌరభ్ గౌర్, ఏపీఎంఎసఐడీసీ ఎండీ గిరిషా తదితరులు పాల్గొన్నారు.

# 9 అర్జీలు



**లింగ సముద్రం క్రైం కౌంటర్ ప్రతినిధి,**వన్ విల్లెజీ 4 విజిట్ లొ భాగంగా చిన్నపవని గ్రామం లొ రెండవ విడత గ్రామ సభలో రెవిన్యూ సంబందించి ఎక్కువ గా పోకస్ పెట్టి పెండింగ్ ఏమి ఉన్నాయి, ఎందుకు పరిస్కారం కావటం లేదు అని పరిశీలించి పరిస్కారం చేయాలని గ్రామ రెవిన్యూ అధికారిని గ్రామ సర్వేయర్నీ ఆదేశించి నిర్థిష్ట సమయం లోరిపోర్ట్ లను కార్యాలయంలో అంద చేయాలనీ తెలియ జేశారు.మొత్తం అర్జీలు 9 వచ్చాయి. ముటేషన్ ఇతర పెండింగ్ సమస్యల అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమం లొ తహసీల్దార్ ఎం.కోటేశ్వరరావు, ఆర్ ఐ ఏం.రమణయ్య, గ్రామ రెవిన్యూ అధికారి నాగరాజు, సర్వేయర్ శివ నాయకులు మానోహర్ గ్రామస్తులు రైతులు, పాల్గొన్నారు.

# పదవుల బొనాంజా!

## టీడీపీలో 1,050 మందికి పోస్టులు
## ఒక్కో పార్లమెంటరీ కమిటీలో 40 మంది
## బీసీలకు 37%, ఎస్సీలకు 20%
## ఓసీ-32%, ఎస్టీ-4%, మైనారిటీలకు 7
## మహిళలకు 28 శాతం కేటాయింపు

**క్రైం కౌంటర్ న్యూస్ :** అమరావతి, డిసెంబరు 24: తెలుగుదేశం పార్టీలో పదవుల జాతరకు తెరలేచింది. పార్లమెంటరీ నియోజకవర్గ కమిటీలను బుధవారం ప్రకటించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాకుండా 40 మందితో కూడిన జంబో కమిటీలను ప్రకటించారు. ప్రతి కమిటీలో 9 మంది ఉపాధ్యక్షులు, 9 మంది కార్యనిర్వాహక కార్యదర్శులు, 9 మంది అధికార ప్రతినిధులు, 9 మంది కార్యదర్శులు.. ట్రెజరర్, కార్యాలయ కార్యదర్శి, మీడియా కో-ఆర్డినేటర్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు ఉ ంటారు. ఈ మేరకు జిల్లాల్లోని పార్టీ యంత్రాంగానికి అధిష్ఠానం నుంచి సమాచారం అందింది. రెండ్రోజుల క్రితం పార్లమెంటరీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ప్రకటించారు. వీరితో కలిపి ఒక్కో కమిటీలో 42 మందిని నియమించారు. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 1,050 మందికి పదవులు దక్కాయి. పార్టీ పదవుల్లో మహిళలు, బీసీ, ఎస్సీలకు ప్రాధాన్యమిచ్చారు. బీసీలకు మొత్తం పదవుల్లో 37 శాతం అంటే 389 పదవులు దక్కగా.. ఎస్సీలకు 20 శాతం (207 పదవులు) దక్కాయి. బీసీ, ఎస్సీలకు కలిపి 57 శాతం పదవులు లభించాయి. ఎస్టీలకు 4 శాతం, మైనారిటీలకు 7 శాతం, ఓసీలకు 32 శాతం పదవులు కేటాయించారు. మహిళలకూ పెద్దపీట వేశారు. మొత్తం పదవుల్లో 28 శాతం వారికే ఇచ్చారు.

అసెంబ్లీ ఇన్‌చార్జులపై కసరత్తు

పార్లమెంటరీ కమిటీల ఏర్పాటు ప్రక్రియను విజయవంతంగా ముగించుకున్న టీడీపీ అధిష్ఠానం త్వరలో అసెంబ్లీ ఇన్‌చార్జుల నియామక ప్రక్రియపై దృష్టి పెట్టనుంది. రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను టీడీపీ ఎమ్మెల్యేలు 135 నియోజకవర్గాల్లో ఉన్నారు. మిగిలిన 40 నియోజకవర్గాల్లో వైసీపీ గెలుపొందిన 11 నియోజకవర్గాల్లో.. తంబళ్లపల్లె తప్ప మిగిలిన 10 చోట్ల టీడీపీ తరఫున పోటీ చేసిన అభ్యర్థులు లేదా గతంలో ఇన్‌చార్జులుగా ఉన్నవారినే కొనసాగిస్తున్నారు. కూటమి పార్టీలైన జనసేన, బీజేపీ గెలుపొందిన 29 నియోజకవర్గాల్లో.. ఎచ్చెర్ల, పాలకొండ, విశాఖ ఉత్తరం, యలమంచిలి, కైకలూరు, అవనిగడ్డ, పి.గన్నవరం, విజయవాడ పశ్చిమ, తిరుపతి మొదలైనవాటికే పార్టీ ఇన్‌చార్జులను నియమించాల్సి ఉంది. ఈ నెలాఖరులోగా వీరినీ నియమించనున్నట్లు టీడీపీ వర్గాలు తెలిపాయి.

# ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఎన్సీసీ విద్యార్థికి జాతీయ స్థాయి అరుదైన గౌరవం

## లక్షద్వీప్ స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్‌కు ఎంపిక



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,పట్టణంలోని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఎన్సీసీ విభాగానికి చెందిన విద్యార్థి పి. షంషుద్దీన్ ప్రతిష్ఠాత్మకమైన స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ (కు ఎంపిక కావడం కళాశాలకే గర్వకారణంగా నిలిచింది.

ఈ జాతీయ స్థాయి ఎన్సీసీ శిబిరం లక్షద్వీప్ %-% కావరట్టి ఐలాండ్ లో 23 డిసెంబర్ 2025 నుండి 03 జనవరి 2026 వరకు జరగనుంది. దేశవ్యాప్తంగా ఎంపికైన ఉత్తమ ఎన్సీసీ కేడెట్లు మాత్రమే ఈ శిబిరంలో పాల్గొనడం విశేషం. ఈ క్యాంప్ ద్వారా జాతీయ సమైక్యత, సాంస్కృతిక ఐక్యత, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ వంటి విలువలు విద్యార్థుల్లో మరింత బలపడతాయని పేర్కొన్నారు. పి. షంషుద్దీన్ 34(ఏ) ఎన్సీసీ బెటాలియన్ %-% ఒంగోలు పరిధిలో శిక్షణ పొందుతూ, క్రమశిక్షణ, సేవాభావం, ప్రతిభతో ఈ అరుదైన అవకాశాన్ని సాధించారని కళాశాల వర్గాలు వెల్లడించాయి.ఈ సందర్భంగా ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ సెక్రటరీ %ఌ% కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ విద్యార్థిని అభినందిస్తూ, ఈ విజయంతో కళాశాల ప్రతిష్ట జాతీయ స్థాయిలో మరింత పెరిగిందని పేర్కొన్నారు. ఇలాంటి అవకాశాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. చి. రవికుమార్ గారు విద్యార్థి పి. షంషుద్దీన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఎన్సీసీ ద్వారా విద్యార్థులు దేశ సేవకు సిద్ధమవుతారని, ఈ ఎంపిక కళాశాల ఎన్సీసీ విభాగం సాధించిన గొప్ప విజయమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఇలాంటి జాతీయ, అంతర్జాతీయ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థి సాధించిన ఈ ఘనత ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని, ఎన్సీసీ కార్యక్రమాల్లో కళాశాల ఎల్లప్పుడూ ముందుంటుందని కళాశాల యాజమాన్యం తెలిపింది.

# ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలి! కుప్పం ఇన్చార్జి కంచర్ల శ్రీకాంత్



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బుధవారం కుప్పం మునిసిపాలిటీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ 14 అనుబంధ కమిటీలతో శిక్షణ తరగతులు బుధవారం జరిగాయి. సీఎంనారా చంద్రబాబునాయుడు కుప్పం మున్సిపాలిటీకి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్న విషయాన్ని క్లుప్తంగా వివరించారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికలకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు .ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు అందుతున్నాయా అని తెలుసుకొని, అర్హులైన వారికి ఎవరికైనా అందని పక్షాన వారికి అందేలా బాధ్యత తీసుకోవాలనిసూచించారు.ఈకార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ , కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్ ఏపీఎస్ఆర్టీసీ ఉపఅధ్యక్షులు పి ఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి, పీకేఎం యు డి ఎ చైర్మన్ డా. సురేష్ బాబు , ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి చేర్మెన్ రాజశేఖర్ , రెస్కో చేర్మెన్ ప్రతాప్ , మున్సిపాలిటీ ఛైర్మెన్సెల్వరాజ్ ,మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ , ,కుప్పంమండల పార్టీ అధ్యక్షులు రాజుగోపాల్,గుడుపల్లి పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యం గారు,శాంతిపురం పార్టీ అధ్యక్షులు ఉదయ్ కుమార్ ,రామకుప్పం పార్టీ అధ్యక్షులు వెంకటరమణ, మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ ఆయాఅనుబంధ కమిటీల నెంబర్స్ , తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# పిఎసీఎస్ పెట్రోల్ బంకును ప్రారంభించిన మంత్రి డోలా, ఎమ్మెల్యే ఉగ్ర





**పామూరు, డిసెంబర్ 24 , క్రైం కౌంటర్** పామూరు మండలం వగ్గంపల్లిలో పిఎసిఎస్ పామూరు శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఫిల్లింగ్ సెంటర్ ను బుధవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య లు ప్రారంభించారు. అనంతరం మంత్రి డోలా వాహనాలకు ఇంధనాన్ని పంపు ద్వారా నింపారు. ఈ కార్యక్రమంలో పామూరు సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, పామూరు మండల టిడిపి మాజీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, పామూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, పామూరు పట్టణ తెదేపా ఉపాధ్యక్షుడు ఇర్రి కోటిరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ ఎలమందల రహిముల్ల, ఇన్నిమెర్ల గ్రామ కమిటీ అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు, నార్సింగ్ సాంబయ్య, తడికమల్ల సుబ్బారావు, మెంటా నరసింహారావు,బండ్ల నారాయణ, పోకా నాయుడు బాబు, ఉప్పుగండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# తిరుమలలో వైకుంఠ ఏకాదశి.. 3000 మంది పోలీసులతో పటిష్ట భద్రత

**క్రైం కౌంటర్ న్యూస్ :** తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, రద్దీని దృష్టిలో ఉంచుకొని డిసెంబర్ 30, 31, జనవరి 1 తేదీల్లో ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు బుధవారం సమీక్ష నిర్వహించారు. మూడు వేల మంది పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. నకిలీ టోకెన్లపై దృష్టి సారించి, 3000 కెమెరాలతో పర్యవేక్షణ చేపట్టారు. ఫేక్ టోకెన్ల విక్రయానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

# సినిమా



## “టికెట్ రేట్ కంటే పాప్ కార్న్ రేట్ ఎక్కువ అయింది..”

సినిమా టికెట్ రేట్లతో పోలిస్తే థియేటర్లలో పాప్‌కార్న్, కూల్‌డ్రింక్స్ ధరలే ఎక్కువగా ఉన్నాయన్న అభిప్రాయం ఇటీవలి కాలంలో సినిమా ప్రేక్షకుల నుంచి వినిపిస్తోంది. ఒక మధ్యతరగతి కుటుంబం సినిమా చూడాలంటే టికెట్‌తో పాటు ఇతర ఖర్చులు కలిపి ఒక్కొక్కరిపై కనీసం రూ.500 వరకు ఖర్చవుతోందని సినీ అభిమానులు వాపోతున్నారు. ఈ పరిస్థితుల్లో థియేటర్లకు వెళ్లడం కష్టమవుతోందన్న ఆవేదన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో, ఇదే అంశంపై సినీ దర్శకుడు తేజ కూడా స్పందించారు. టికెట్ రేట్ల కంటే థియేటర్లలో పాప్‌కార్న్, ఇతర ఆహార పదార్థాల ధరలే ఎక్కువగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

థియేటర్లలో వాస్తవంగా ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తేజ అన్నారు. సినిమా టికెట్ రేట్లు, షూటింగ్ ప్రోత్సాహకాలకు సంబంధించి ఏపీ ప్రభుత్వం గురువారం సమావేశం నిర్వహించింది. సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశానికి తేజతో పాటు పలువురు పంపిణీదారులు, సినిమా రంగ ప్రతినిధులు హాజరయ్యారు.

**టికెట్ రేట్లపై సమగ్ర చర్చ**

ఏపీలో సినిమా షూటింగ్‌లకు ఇస్తున్న రాయితీలు, ఇప్పటి వరకు అమలులో ఉన్న జీఓలు, భవిష్యత్‌లో తీసుకోవాల్సిన నిర్ణయాలపై ఏపీ ప్రభుత్వం ఒక అంతర్గత సమావేశాన్ని నిర్వహించుకుంది. టికెట్ రేట్ల పెంపుపై కోర్టుల తీర్పులు, తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై కూడా చర్చించింది. ఈ సమావేశానికి హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, న్యాయశాఖ కార్యదర్శి, ఎఫ్‌డీసీ అధికారులు, సినీ నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డైరెక్టర్ లు హాజరయ్యారు.

**ఒకే జీఓపై నిర్ణయం**

ఈ సమావేశం అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ప్రతి సినిమాకు టికెట్ రేట్లు పెంచడం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. టికెట్ రేట్లకు సంబంధించి ఒకే జీఓ ఉండేలా నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. పెద్ద బడ్జెట్ సినిమాల్లో ఆర్టిస్టుల రెమ్యునరేషన్ అంశంపైనా చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని.మంత్రి తెలిపారు. డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలతో విడిగా సమావేశాలు నిర్వహించి సినిమా పరిశ్రమ సమస్యలను విని పరిష్కారం చూపుతామని అన్నారు దుర్గేష్. తెలుగు సినిమా పాన్ వరల్డ్ స్థాయికి ఎదిగిందని, వేల కోట్ల బడ్జెట్‌లతో సినిమాలు రూపొందుతున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

**ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం**

సినిమా షూటింగ్‌లకు ప్రోత్సాహం, టికెట్ రేట్ల అంశాలపై జరిగిన ఈ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన సినీ దర్శకుడు తేజ, థియేటర్లలో ప్రస్తుతం ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. టికెట్ రేట్లతో పోలిస్తే పాప్‌కార్న్, ఇతర ఆహార పదార్థాల ధరలే ఎక్కువగా ఉండటం ప్రేక్షకులను థియేటర్లకు దూరం చేస్తోందని అన్నారు. ఓటిటి వేదికలు, పైరసీ కారణంగా సినిమా పరిశ్రమకు గణనీయమైన నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. పరిశ్రమ వైపు నుంచి తమ అభిప్రాయాలను స్పష్టంగా ప్రభుత్వం ముందు ఉంచామని, తెలుగు సినిమా ప్రపంచ స్థాయిలో మరింత గుర్తింపు పొందేలా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తేజ అభిప్రాయపడ్డారు





## వారానికి ఇవి 2 పచ్చిగానే నమిలి తింటే.. జీవితంలో క్యాన్సర్ రాదట!

క్యారెట్లు తినడం ఆరోగ్యానికి మంచిదన్న సంగతి అందరికీ తెలిసిన విషయమే. వారానికి కనీసం రెండుసార్లు క్యారెట్లు తినడం వల్ల తీవ్రమైన వ్యాధుల నుంచి దూరంగా ఉండవచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. క్యారెట్లను సలాడ్ల నుంచి జ్యూస్‌ల వరకు అనేక విధాలుగా తినవచ్చు. ముఖ్యంగా శీతాకాలంలో క్యారెట్లు తాజా కూరగాయలు, పండ్లతో పాటు తక్కువ ధరకే లభిస్తాయి. కాబట్టి ఈ కాలంలో తాజా క్యారెట్లను తినడం చాలా సులువు. ఇవి తినడానికి రుచికరంగా కూడా ఉ ంటాయి. ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

**కొలొరెక్టల్ క్యాన్సర్‌ను నివారించడంలో క్యారెట్లు భేష్**

కొంతమంది తాజా క్యారెట్లను పచ్చిగా తింటారు. మరికొందరు వాటిని వివిధ వంటలలో తయారు చేసి తింటారు. ప్రత్యేకత ఏమిటంటే మీరు ఈ క్యారెట్లను ఎలా తిన్నా, అవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇటీవలి అధ్యయనం ప్రకారం.. వారానికి 2 నుండి 4 పచ్చి క్యారెట్లు తినడం వల్ల కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదాన్ని దాదాపు 17 శాతం తగ్గించవచ్చుట. కొలొరెక్టల్ క్యాన్సర్ అనేది పెద్దప్రేగు లేదా పురీషనాళంలో ప్రారంభమయ్యే క్యాన్సర్. ఇది సాధారణంగా పాలిప్స్ అని పిలువబడే పెరుగుదలల వల్ల సంభవిస్తుంది.

క్యారెట్లలో కెరోటినాయిడ్లు, లుటిన్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. వీటిని వారానికి కనీసం రెండుసార్లు తీసుకోవడం పాలిప్స్ పేగుల్లో ఏర్పడకుండా నిరోధిస్తుంది. క్యారెట్లు శరీర రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. వాటి శోథ నిరోధక లక్షణాల కారణంగా అవి రక్త నాళాలపై ఒత్తిడిని తగ్గిస్తాయి. విటమిన్ కె, విటమిన్ బి6 వంటి ఇతర పోషకాలకు మంచి మూలం. వీటిలోని బీటా-కెరోటిన్ రేచీకటి, కంటి సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. అయితే క్యారెట్లతో తయారు చేసిన స్వీట్లు లేదా ఇతర ఆహారాలను తినడం కంటే పచ్చి క్యారెట్లు తినడం ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులోని ఫైబర్ కంటెంట్ కారణంగా వీటిని ఎక్కువగా తినడం వల్ల జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి తినేటప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిది.



## వీటి పేరు ఏంటో తెలుసా..?

ఆరోగ్యంపై శ్రద్ధ ఉన్నవాళ్లు తప్పకుండా ఫ్రూట్స్ ఇష్టపడతారు. రోజుకో ఆపిల్ తినండి అని కొందరు చెబితే.. మరికొందరు మన ప్రాంతంలో దొరికే జామ కాయ అంతకంటే మంచిది అని సలహా ఇస్తారు. అయితే ఏది ఏమైనా పండ్లు మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలో ఉండే విటమిన్లు , ఖనిజాలు, ఫైబర్ శరీరానికి ఎంతో అవసరము. వీటిని నిత్యం తీసుకోవటం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగటంతో పాటు జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇవి శరీరానికి కావలసిన శక్తిని ఇవ్వటంతో పాటు చర్మం , గుండె , కళ్ల ఆరోగ్యాన్ని కాపాడుతాయి.ఏ పండు దేనికి పనిచేస్తుంది ఆపిల్ గుండెకి మేలు చేస్తే.. అరటిపండు తినటం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. నారింజలో విటమిన్ %జ% ఉండటం వల్ల రోగనిరోధకశక్తి పెరుగుతుంది. పండ్లలో రారాజు మామిడిలో విటమిన్ %ూ, జ% పుష్కలంగా ఉంటాయి. బొప్పాయి తినటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది , ద్రాక్షలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉన్నాయని చెబుతారు వైద్యులు , డైటీషియన్లు. అందుకే ప్రతి ఒక్కరు తమ ఆహారం లో రోజూ 2 నుంచి మూడు రకాల పండ్లు తీసుకోవాలని చెబుతారు.

**ప్రకృతి మనకు అందించిన మరో వరం నోని..**

పండ్ల గురించి మనలో చాలా మందికి ఎంతో కొంత అవగాహన ఉంటుంది. అయితే సీజన్‌ను బట్టి ప్రాంతాన్ని బట్టి అక్కడ లభించే పండ్లు ఆయా ప్రాంతాల ప్రజలు తమ ఆహారం లో తీసుకుంటారు. ఇపుడు వాణిజ్యం విస్తృతి పెరగటంతో దేశీయంగా లభించే పండ్లతో పాటు విదేశీ ఫలాలు మనకు అందుబాటులోకి వస్తున్నాయి. అయితే నోని పండు మన భారతదేశంలోనే పెరుగుతుంది. ఆరోగ్యానికి మేలు చేసే ఈ పండు మనకు ప్రకృతి ప్రసాదించిన వరంగా చెబుతారు. భారతదేశం సహా ఉష్ణమండల ప్రాంతాల్లో పెరిగే యీ నోని చెట్టు పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు , విటమిన్లు , ఖనిజాలు సంవృద్ధిగా ఉంటాయి. ఇవి రోగ నిరోధకశక్తిని మెరుగుపరుస్తాయి. ప్రాచీనకాలం నుంచి ఆయుర్వేదంలో ఈ పండ్లను వినియోగిస్తున్నారు. జ్యూస్ రూపంలో ఎక్కువగా దిన్ని తీసుకుంటారు. వాసన , రుచి కాస్త భిన్నంగా ఉన్నా ఇందులో ఉన్న ఔషధ గుణాల వలన ఈ పండు ఎంతో విలువైనదిగా ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

## మెరుపు సెంచరీతో ,,,,

### సచిన్ రికార్డును బద్ధలుకొట్టిన విరాట్ కోహ్లి

దేశవాళీ క్రికెట్ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఆడుతున్నాడు. ఢిల్లీ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న కింగ్ కోహ్లీ.. బెంగళూరు వేదికగా బుధవారం (డిసెంబర్ 24) ఆంధ్ర జట్టుతో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. దాదాపు 130 స్ట్రైక్ రేట్‌తో 83 బంతుల్లో సూపర్ సెంచరీ (101 బంతుల్లో 131 పరుగులు) నమోదు చేశాడు. ఈ శకత ప్రదర్శనతో సరికొత్త రికార్డు క్రియేట్ చేశాడు విరాట్ కోహ్లి. దీంతో ఇప్పటివరకు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెందూల్కర్ పేరిట ఉన్న రికార్డును బద్ధలుకొట్టాడు.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్ర జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. రిక్కీ బూయ్ (122) సెంచరీతో అదరగొట్టాడు. ఓపెనర్లతో సహా మిగతా బ్యాటర్లు ఫర్వాలేదనిపించారు. అయితే ఢిల్లీ బౌలర్లలో సమర్జీత్ సింగ్ ఒక్కడే ఐదు వికెట్లు తీయడం గమానార్హం. ఇక ప్రిన్స్ యాదవ్ 3 వికెట్లు పడగొట్టాడు. ఆంధ్ర నిర్దేశించిన భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ.. ఆరంభంలోనే తడబడింది. ఓపెనర్ అర్పిత్ రానా డకౌట్ అయ్యాడు. అనంతరం బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ.. మరో ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్యతో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. 114 పరుగుల వద్ద ప్రియాన్ష్ (74) పెలివియన్ చేరడంతో.. మ్యాచ్‌ను తన కంట్రోల్‌కి తీసుకున్నాడు విరాట్ కోహ్లి. అనతరం విజృంభించాడు కింగ్ కోహ్లి. ధనాధన్ ఇన్నింగ్స్‌లో ఢిల్లీని విజయ తీరాలకు చేర్చాడు. అయితే ఈ సూపర్ సెంచరీతో అరుదైన రికార్డు సొంతం చేసుకున్నాడు విరాట్. లిస్టు-ఏ వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 16,000 పరుగులు చేసిన క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పాడు. కోహ్లి కేవలం 330 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయిని అందుకోవడం విశేషం. గతంలో ఈ రికార్డ్ “గాడ్ ఆఫ్ క్రికెట్” సచిన్ తెందూల్కర్ పేరిట ఉండే. సచిన్ 391 ఇన్నింగ్స్‌లో 16 వేల పరుగుల మార్క్‌ను అందుకున్నాడు. కాగా, దాదాపు 15 ఏళ్ల తర్వాత మళ్లీ విజయ్ హజారే ట్రోఫీ ఆడుతున్న కోహ్లి ఈ రికార్డ్ సృష్టించాడు. కాగా, ఈ మ్యాచ్‌లో చేసిన సెంచరీ లిస్ట్-ఏ క్రికెట్‌లో 58వ శతకం కావడం గమనార్హం. గతంలో కూడా విజయ్ హజారే ట్రోఫీలో కోహ్లి పేరిట మంచి రికార్డు ఉంది. విరాట్ 13 మ్యాచుల్లో 68 సగటుతో 819 పరుగులు చేశాడు. ఇందులో 4 సెంచరీలు, 3 అర్ధ సెంచరీలు ఉన్నాయి. కాగా, న్యూజిలాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్‌కు ముందు కింగ్ కోహ్లి ఇలా ఫామ్‌లోకి రావడం టీమిండియాకు మంచిపరిణామమే.



## ‘బూమ్రా, పంత్ నాకు సారీ చెప్పారు’.. కోల్‌కతా వివాదంపై బవుమా క్లారిటీ

ఇటీవల దక్షిణాఫ్రికా ఇండియా పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. అందులో భాగంగా కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా భారత్, సౌతాఫ్రికా తొలి టెస్టు ఆడాయి. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా 30 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో ప్రోటీస్ కెప్టెన్ తెంబ బావుమా.. టీమిండియా ప్లేయర్లు జస్‌ప్రీత్ బూమ్రా, రిషభ్ పంత్ వివాదం చర్చనీయాంశమైంది. దీనిపై క్రికెట్ అభిమానులు బూమ్రాపై విమర్శలు గుప్పించారు. తాజాగా ఈ విషయంపై స్పందించాడు తెంబ బవుమా. బుమ్రా, పంత్ తనకు క్షమాపణ చెప్పారని తెలిపాడు.కోల్‌కతా టెస్టులో బూమ్రా, పంత్ తన గురించి చేసిన వ్యాఖ్యల గురించి బవుమా క్లారిటీ ఇచ్చాడు. తనపై చేసిన కామెంట్ల విషయంలో బూమ్రా, పంత్ తనకు క్షమాపణ తెలిపారని చెప్పాడు. వాళ్లు సారీ చెప్పినప్పుడు.. ఎందుకు చెబుతున్నారో అర్థం కాలేదన్నాడు. అనంతరం ఈ విషయం తన మీడియా మేనేజర్‌తో మాట్లాడితేనే తెలిసిందని చెప్పాడు. అయితే గ్రౌండ్‌లో జరిగిన సంఘటనలను అక్కడే వదిలేస్తామని.. కానీ మైదానంలో ప్రత్యర్థి ప్లేయర్లు అన్న మాటలను మర్చిపోలేమని బవుమా అన్నాడు. అలాగని ఆ ప్లేయర్లపై ద్వేషం పెంచుకోలేమని చెప్పాడు. అలాంటి మాటలు మరింత మోటివేషన్ లాగా పనిచేస్తాయని చెప్పాడు. కాగా, ఈ టెస్ట్ సిరీస్‌లో 2-0 తేడాతో భారత్‌ను వైట్‌వాష్ చేసింది దక్షిణాఫ్రికా. అసలేంటి వివాదం..దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో బుమ్రా 13 ఓవర్లో ఆఖరి బంతిని బవుమాకు వేశాడు. షాట్ ఆడే క్రమంలో బాల్ బవుమా ప్యాడ్‌కు తగిలింది. దీంతో బౌలర్‌తో పాటు టీమిండియా ఫీల్డర్లు కూడా ఎల్బీడబ్ల్యూకు అప్పీల్ చేశారు. అంపైర్ మాత్రం అవుట్ ఇవ్వడానికి నిరాకరించాడు. దీంతో డీఆర్ఎస్ తీసుకునే విషయంలో బుమ్రా, వికెట్ కీపర్ పంత్ చర్చించుకున్నారు. అయితే బంతి బవుమా ప్యాడ్స్‌కు ఎత్తుగా తగిలిందని పంత్ చెప్పాడు. అందుకు బుమ్రా స్పందిస్తూ ‘బౌనా భీ హై’ అని అన్నాడు. అయితే ‘బౌనా’ అంటే మరుగుజ్జు అని అర్థం. బవుమా పొట్టిగా ఉండటంతో బంతి స్టంప్స్‌ను మిస్ అయ్యే అవకాశం ఉందని చెప్పడానికి బుమ్రా ఆ పదం ఉ పయోగించాడు. అయితే దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవ్వడంతో నెటిజన్లు బుమ్రాపై మండిపడ్డారు. కాగా, ఈ విషయంపై దక్షిణాఫ్రికా బ్యాటింగ్ కోచ్ యాష్‌వెల్ ప్రిన్స్ అప్పుడే స్పందించాడు. ఇలా జరగడం ఇదే తొలిసారని.. కానీ ఇప్పటివరకు డ్రెస్సింగ్ రూమ్‌లో ఎలాంటి చర్చ జరగలేదన్నాడు. ఇక్కడ జరిగిన దానివల్ల ఎవ్వరికీ పెద్దగా ఇబ్బంది కలగలేదని అనుకుంటున్నట్లు చెప్పాడు. అయితే బుమ్రా సారీ చెప్పడంతో ఈ వివాదానికి ఎండ్ కార్డ్ పడినట్లు అయింది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com